దొంతిని పరామర్శించిన సీఎం

- సీఎం పర్యటనకు సురేఖ దూరం
- రాజకీయవర్గాల్లో చర్చ

వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 15(తెలుగుప్రభ) : నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మంత్రులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల ఎమ్మెల్యే మాధవరెడ్డి మాతృమూర్తి కాంతమ్మ మృతి చెందారు. ఆయనను సీఎం రేవంత్ రెడ్డి బుధవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిలతో కలిసి మాధవరెడ్డిని పరామర్శించారు.కాజీపేట ప్రశాంత్ నగర్ సమీపంలోని పిజిఆర్ గార్డెన్ లో నిర్వహించిన కాంతమ్మ దశదిన ఖర్మలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొంతి కాంతమ్మ చిత్రపటానికి సీఎం పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. మాధవ రెడ్డి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఉత్కంఠకు తెర..

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి పరామర్శించడంతో రాజకీయ ఉత్కంఠకు తెర పడింది. ఎందుకంటే సుమారు రెండేళ్లుగా వారిద్దరూ కలుసుకోలేదు. మాధవరెడ్డి మాతృమూర్తి దశదిన ఖర్మ కార్యక్రమంలో సీఎం, దొంతి కలుసుకోవడం రాజకీయవర్గాల్లో చర్చకు దారి తీసింది. అంతకుముందు హైదరాబాద్ నుంచి హనుమకొండకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి కి రాష్ట్ర మంత్రి అనసూయ సీతక్క, ఎంపీలు పోరిక బలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, యశస్విని రెడ్డి, కే ఆర్. నాగరాజు, గండ్ర సత్యనారాయణరావు , హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, పలువురు కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, పోరిక బలరాం నాయక్, రఘువీర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు సీఎం పర్యటనలో ఉన్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో నగరంలో పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.

సీఎం పర్యటనకు సురేఖ దూరం

సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దూరంగా ఉన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మంత్రి కొండా సురేఖ దంపతుల మధ్య విబేధాలున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆ కార్యక్రమానికి కొండా సురేఖ రాలేదనని సమాచారం.అయితే సీఎం వచ్చినప్పుడు జిల్లాకు చెందిన మంత్రిగా స్వాగతం పలుకొచ్చు కదా అని పలువురు చర్చించుకుంటున్నారు. మరోవైపు ఈ దశదినకర్మ సమాచారం మంత్రి సురేఖకు లేదని కొండా అనుచరులు చర్చించుకుంటున్నారు. మంగళవారం మంత్రి నగరంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కేబినెట్ మంత్రిగా తాను ఎక్కడికి వెళ్లాలో ఎక్కడికి వెళ్ళద్దో తనకు తెలుసని అదే రోజు ఓ సమావేశం లో చెప్పారు. అదే రోజు సాయంత్రం మంత్రి వరంగల్ నుంచి హైదరాబాద్ కు వెళ్లారు. అదే రోజు మంత్రి కొండా సురేఖ ఓఎస్డీని తొలిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారి చేయడం గమనార్హం. ఇటీవల మంత్రి కొండా సురేఖ, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మధ్య మేడారం అభివృద్ధి పనుల టెండర్ల విషయంలో వివాదం తలెత్తిన విషయం విదితమే.

కొలిక్కి వచ్చిన ఇండియా కూటమి సీట్ల పంపకం

అధికారికంగా ప్రకటించాల్సి ఉన్నది

న్యూఢిల్లీ, అక్టోబర్ 15 (తెలుగుప్రభ) : బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమిలో సీట్ల పంపకం కొలిక్కి వచ్చింది. ఆర్జేడీ 144 సీట్లలో పోటీ చేస్తామని ప్రకటించి ఇప్పుడు 135 స్థానాల్లో బరిలో నిలువనున్నది. 70 సీట్లలో పోటీ చేస్తామన్న కాంగ్రెస్ 61 స్థానాలకు అంగీకరించినట్లు ఆయా వర్గాలు జాతీయ మీడియాకు చెప్పినట్లు సమాచారం. 243 సీట్లున్న బిహార్‌లో మిగిలిన సీట్లలో వామపక్షపార్టీలు సీపీఐఎంఎల్, సీపీఐతో పాటు ముఖేశ్ సాహ్ని నేతృత్వంలోని వికాశీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ) పోటీ చేస్తాయి. ఇందులో సీపీఐఎంఎల్, సీపీఐ 29 – 31, వీఐపీ 16 సీట్లలో పోటీ చేస్తాయని తెలిపాయి. ఇండియా కూటమి తరపున పోటీ చేయబోయే పార్టీ మధ్య కుదిరిన సీట్ల సర్దుబాటు ఇది. ఇవి కొంచెం అటూ ఇటూ ఉండొచ్చు. కానీ దాదాపు ఇండియా కూటమి భాగస్వామ్యపక్షాల మధ్య కుదిరిన సీట్ల పంపకం ఇదేని చెప్పాయి. అయితే ఈ సీట్ల పంపకంపై ఇండియా కూటమి అధికారికంగా ప్రకటించాల్సి ఉన్నది. అయితే కూటమి మధ్య సీట్ల సర్దుబాటు పూర్తి కాకపోవడానికి కారణం కాంగ్రెస్ పార్టీనే. తేజస్వీ యాదవ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించడంలో ఆ పార్టీ జాప్యం చేస్తున్నది. దీనిపై ఏమైనా విభేదాలున్నాయన్న విషయం తెలియదు. కాంగ్రెస్ 70కి పైగా సీట్లు డిమాండ్ చేస్తోంది. ఈ డిమాండ్‌ను ముందుకు తీసుకెళ్లడానికే ఆ పార్టీ ఉద్దేశపూర్వకంగా తేజస్వి యాదవ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించడానికి అంగీకారం తెలుపవడం లేదు. నిజానికి తేజస్వీ యాదవ్ ఈ విషయంపై బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నప్పటికీ, దానిపై కాంగ్రెస్ పార్టీ ఉద్దేశపూర్వకంగా మౌనం పాటిస్తున్నది. ఈ రెండింటి మధ్య జరుగుతున్న ఈ టగ్ – ఆఫ్‌హార్‌కు తోడు ఝార్ఖండ్‌లో మిత్రపక్షమైన జేఎంఎం, ఐఐపీ (ఇండియా ఇంక్లూజివ్ పార్టీ) ఇందులో చేరడంతో మరింత సంక్లిష్టంగా మారింది. మొదట కూటమిలో ఆరు పార్టీలు ఉన్నాయి. ఆర్జేడీ, కాంగ్రెస్, సీపీఐ, సీపీఐఎంఎల్, వీఐపీ ముకేష్ సాహ్నా పార్టీ మెనుకబడిన వర్గాల ఓట్లలో కొంత ప్రాభల్యాన్ని కలిగి ఉన్నది. అందుకే 50 సీట్లతో పాటు కూటమి గెలిస్తే అ డిప్యూటీ సీఎం పదవిని కోరాడు. వీటిలో జేఎంఎంకు తప్పనిసరిగా ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఎందుకంటే జార్ఖండ్‌లో జేఎంఎం ప్రభుత్వంలో ఆర్జేడీ, కాంగ్రెస్‌లు భాగస్వామిగా ఉన్నాయి. ఆర్జేడీ తన కోటా నుంచి జేఎంఎంకు. కాంగ్రెస్ కోటా నుంచి ఐఐపీ కి కేటాయించనున్నాయి. . చేసేత వర్గాల్లో విస్తృత మద్దతు ఉన్న ఐఐపీకి సహార్సా సీట్లు కేటాయిస్తారని ఆయా వర్గాలు తెలిపాయి.

రేవంత్‌ను ట్రాప్ చేశారు

- ఆ తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేశారు
- అడ్వకేట్ ముకుల్ రోహత్గి వాదనలు
- ఓటుకు నోటు కేసు విచారణ
- నేటికి వాయిదా వేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, అక్టోబర్ 15 (తెలుగుప్రభ) : 2015 నాటి ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దాఖలు చేసిన పిటిషన్లపై బుధవారం సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్ తో కూడిన ధర్మాసనం ఈ కీలక పిటిషన్లను పరిశీలించింది. ఈ కేసులో ప్రధాన నిందితుల్లో ఒకరైన రేవంత్ రెడ్డి (అప్పటి టీడీపీ నేత), తనపై దాఖలైన కేసును అవినీతి నిరోధక చట్టం కింద కాకుండా కేవలం ఎన్నికల చట్టాల కింద మాత్రమే విచారణ జరపాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. రేవంత్ రెడ్డి తరపున సీనియర్ అడ్వకేట్ ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. ఆయన ప్రధానంగా రెండు ముఖ్యమైన అంశాలను ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. ఈ కేసులో రేవంత్ రెడ్డిని ముందుగా ట్రాప్ చేసి ఆ తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని రోహత్గి వాదించారు. ఈ ప్రక్రియలో సాధారణంగా పాటించే జనరల్ డైరీ నమోదు కూడా లేదని కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ సంఘటన జరిగిన 2015లో అమల్లో ఉన్న అవినీతి నిరోధక చట్టం (1988)లోని సెక్షన్లు 7, 11 ప్రకారం లంచం తీసుకోవడమే నేరం అవుతుందని, కానీ లంచం ఇవ్వడానికి కుట్ర చేయడం లేదా లంచం ఇవ్వడం నేరం కాదని రోహత్గి వాదించారు. లంచం ఇవ్వడం కూడా నేరంగా పరిగణించేలా ఈ చట్టంలో సెక్షన్ 8 ను 2018లో సవరించారని గుర్తు చేశారు. అయితే ఈ కేసు 2015 నాటిదని, కాబట్టి రేవంత్‌కు 2015 నాటి చట్టమే వర్తిస్తుందని కోర్టుకు నివేదించారు. ఈ కేసులో మరొక నిందితుడైన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సైతం సుప్రీం కోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. సండ్ర, రేవంత్‌లు దాఖలు చేసిన పిటిషన్లపై పూర్తిగా వినాల్సిన అవసరం ఉందని భావించిన ధర్మాసనం, ఈ పిటిషన్లపై తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.

ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య

- ఈ కేసులో నలుగురు అరెస్ట్
- డీఎస్పీ శ్రీనివాస్ యాదవ్

నాగర్ కర్నూల్, అక్టోబర్ 15 (తెలుగు ప్రభ): అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని భర్తను ప్రియుడితో కలిసి హత్య చేయించిన ఘటన వెలుగులోకి వచ్చింది. డీఎస్పీ బుర్రి శ్రీనివాస్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.... నాగర్ కర్నూల్ మండలం శ్రీపురం గ్రామానికి చెందిన మైన గాని రాములు (37) ప్లంబర్ పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఈనెల 12న తెల్లవారుజామున గుడిపల్లి సమీపంలో మోటార్ సైకిల్ ప్రమాదంలో మరణించినట్లు మృతుని తండ్రి మైనగోని పాండయ్యకు సమాచారం వచ్చింది. సంఘటన స్థలానికి వెళ్లి చూడగా ప్రమాదం జరిగినట్టుగా ఆనవాలు కనిపించలేదు. దీంతో తన కోడలు మానస, ఆమె ప్రియుడు కనులమోని సురేష్ గౌడ్ పై అనుమానంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. మృతుని భార్య మానస. ఆమె ప్రియుడు సురేష్ గౌడ్ లను అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయాలు బైటపడ్డాయి. సురేష్ గౌడ్ తో మృతుని భార్య కు పరిచయం ఏర్పడింది. ఇది అక్రమ సంబంధానికి దారితీసింది. దీన్ని గమనించిన భర్త రాములు భార్యను పలుమార్లు హెచ్చరించారు. తమ అక్రమ సంబంధానికి భర్త అడ్డుగా వస్తున్నారని భావించింది. మర్డర్ ప్లాన్‌ను ప్రియుడికి చెప్పింది. దీనికి అతను అంగీకరించాడు. తన వద్ద పనిచేస్తున్న బాలపీరుతో మాట్లాడి రాములును చంపితే రూ. 2, 80,000 ఇస్తానని ఒప్పందం చేసుకున్నాడు. ఈనెల 8న గుడిపల్లిలో జరిగే ఓ వివాహానికి తాము వెళ్తున్నామని మానస సురేష్ గౌడ్ కు సమాచారం ఇచ్చింది. పథకం ప్రకారం రాములును సురేష్ గౌడ్ కారులోనే ఫోన్ చేసి తన పొలం వద్దకు పిలిపించుకొని బాగా మద్యం తాగించాడు. అనంతరం కారు ఎక్కించుకొని గుడిపల్లి కి తీసుకెళ్లి మళ్లీ తాపించారు. బాలపీరు ఆయన బామ్మర్ది హనుమంతుతో కలిసి సురేష్ గౌడ్ మద్యం సేవించిన రాములు నోటికి, ముక్కుకు ప్లాస్టర్ వేసి ఊపిరాడకుండా చేసి చంపేశారు. రాములు చనిపోయాడని నిర్ధారించుకున్నాకక అతని శవాన్ని గుడిపల్లి సమీపంలోని కేఎల్ఐకాలువ వద్ద పడేశారు. రాములు బైక్ ను అక్కడ డ్యామేజ్ చేసి ప్రమాదంగా చిత్రీకరించే పథకం పన్నారు. పోలీసుల విచారణలో మానసతోపాటు ఆమె ప్రియుడు సురేష్ గౌడ్ నేరం ఒప్పుకున్నారు. ఈహత్యకు సహకరించిన బాలపీరు, ఆయన బామ్మర్ది హనుమంతులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు డీఎస్పీ తెలిపారు.

పోక్సో నిందితుడికి ఏడేళ్ల జైలు

నల్లగొండ, అక్టోబర్ 15 (తెలుగుప్రభ) : మైనర్ బాలికపై అత్యాచారం ఘటన పోక్సో నిందితుడికి ఏడేళ్ల జైలుశిక్ష, రూ.20 వేల జరిమానా విధిస్తూ నల్లగొండ అడిషనల్ డిస్ట్రిక్ట్ కోర్టు జడ్జి రోజా రమణి బుధవారం తీర్పు ఇచ్చారు. ఎస్పీ శరత్ చంద్రపవార్ కథనం మేరకు.. మోతే మండలం సిరికొండ గ్రామానికి చెందిన ఉప్పల నాగార్జున, కేతేపల్లి మండలానికి చెందిన తొమ్మిదేళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. 2012లో బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేతేపల్లి పోలీస్‌స్టేషన్‌లో నిందితుడిపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ, పోక్సో కేసులు నమోదు చేశారు. అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. వాదనల తర్వాత నిందితుడికి జైలుశిక్ష, జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పారు. అదేవిధంగా బాధితురాలికి రూ.7 లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించారు.

ఆదివాసీలు అన్ని రంగాల్లో

అభివృద్ధి చెందాలి

ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 15 (తెలుగుప్రభ) : ఆదివాసులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఆదివాసీలు ఆరాధ్యంగా కొలిచే సంస్కృతీ సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం దండారి ఉత్సవాలని తెలిపారు. భీంపూర్ మండలం భగవాన్ పూర్ లో బుధవారం నిర్వహించిన దండారి కార్యక్రమానికి ఎస్పీ హాజరై మాట్లాడారు. ఆదివాసీలది ప్రపంచంలోనే అత్యంత విభిన్న సంస్కృతి కలిగిన సాంప్రదాయమని పేర్కొన్నారు. తన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ ఉన్నత విద్యను అభ్యసించి భావితరాలకు తమ సాంప్రదాయాలను తెలియజేయాలని సూచించారు. యువతకు, పిల్లలకు చదువుపై ప్రాధాన్యతను తెలియజేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి, జైనథ్ సీఐ శ్రావణ్, భీంపూర్ ఎస్ఐ విక్రమ్, సిబ్బంది పాల్గొన్నారు.

V.V. SANGH'S
BASAVESHWARA INSTITUTE OF INFORMATION TECHNOLOGY (BIIT)
ESTD : 1999
(Approved by AICTE, New Delhi and Affiliated to Osmania University)
#3-4-480. Opp. Reddy Women' s College. Barkatpura. Hyderabad 500027
Ph.No. 040-27560197 / 8500121956

MBA Spot Admissions

Applications are invited from eligible candidates for admission into **MBA** course under **Spot Admissions** for the year **2025-2026**, College code BASB.
Interested candidates are required to approach the College along with all original certificates and prescribed fees.

Sd/- Secretary Sd/- Chairman

MALLA REDDY ENGINEERING COLLEGE FOR WOMEN
(Autonomous Institution – UGC, Govt. of India)
Programmes Accredited by NBA
Accredited by NAAC with 'A+' Grade UGC, Govt.of India
Affiliated to JNTUH, Approved by AICTE, ISO 9001:2015 Certified Institution
Maisammaguda (V), Dhullapally (Post), (Via) Kompally, Medchal Malkajgiri Dist. T.G-500100

TGICET INSTITUTIONAL SPOT ADMISSIONS - MBA 1st YEAR- 2025

Eligible candidates who have not taken admission anywhere so far with TGICET Rank or without Rank can attend Institutional Spot Admissions for available vacancies in:

MBA

Candidates should submit the application on or before 16.10.2025.
Spot admissions at Institution: 16.10.2025.
The selected candidates are required to submit all original certificates. Processing Fee of TGICET qualified candidates Rs.1,300/- and not qualified candidates Rs.2,100/- Spot admissions will be carried out strictly as per the Guidelines issued by the Convener, TGICET-2025
Note: Fee Reimbursement not applicable for Spot Admissions. Secretary

రేపు హ్యామ్ రోడ్లకు టెండర్లు

హైదరాబాద్, అక్టోబర్ 15 (తెలుగుప్రభ) : హైబిడ్ యాన్యుయిటీ మోడ్ (హ్యామ్) ప్రాజెక్టు అమలుతో గ్రామీణ రహదారి సదుపాయాలు మరింత బలోపేతం అవుతాయని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. హ్యామ్ విధానం ద్వారా గ్రామీణ రహదారుల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని, రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయన్నారు. రేపు హ్యామ్ ప్రాజెక్టుల కోసం టెండర్ నోటిఫికేషన్ విడుదల కానుందని.., టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. ఫేజ్ – 1లో 17 ప్యాకేజీల కింద 96 నియోజకవర్గాల పరిధిలో 2,162 రహదారులు (7,449.50 కిలోమీటర్లు) నిర్మించనున్నామని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ రహదారి నిర్మాణ సంస్థలు టెండర్లలో పాల్గొనాలని సూచించారు. గ్రామ పంచాయతీ నుంచి మండల కేంద్రం.. అక్కడి నుంచి జిల్లాలు.., అటు నుంచి రాజధాని వరకు రహదారి కనెక్టివిటీ పెంచేందుకు హ్యామ్ పద్ధతిలో నిర్మాణం, అప్‌గ్రేడేషన్, నిర్వహణ చేపట్టేందుకు ప్రభుత్వం సంకల్పించింది. 40 శాతం వ్యయాన్ని ప్రభుత్వం నిర్మాణ దశలో చెల్లిస్తుంది. మిగిలిన 60 శాతాన్ని కాంట్రాక్టర్లు బ్యాంకుల ద్వారా సమీకరిస్తారు. రహదారుల నిర్మాణం పూర్తయిన తర్వాత 15 ఏళ్లపాటు నిర్వహణ బాధ్యత కూడా కాంట్రాక్టర్లదే. ఈ ప్రాజెక్టును మూడు దశల్లో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఫేజ్ – 1 కోసం టెక్నో ఎకనామిక్ ఫీజిబిలిటీ స్టడీని పూర్తి చేశారు. ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు, ఎంపీల ప్రతిపాదనలకు అనుగుణంగా ప్రతిపాదిత పనులను పంచాయతీ రాజ్ ఇంజినీర్లు ఎంపిక చేశారు. కేబినెట్ ఇప్పటికే పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ప్రతిపాదనలు ఆమోదించింది. ప్రభుత్వం 17 ప్యాకేజీలుగా పీఆర్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ సర్కిళ్ల వారీగా పరిపాలనా అనుమతి మంజూరు చేసింది. ప్రాజెక్ట్ మొత్తం అంచనా వ్యయం రూ. 6,294.81 కోట్లుగా ఉంది. దీనికి సంబంధించి ఆర్థిక అనుమతి మంజూరైంది. దీంతో ఫేజ్ – 1 హ్యామ్ రోడ్ టెండర్ల ప్రక్రియను ప్రారంభించేందుకు ప్రభుత్వం అనుమతులిచ్చింది. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు 17 ప్యాకేజీలకు సంబంధించిన టెండర్ ప్రక్రియను రేపటి నుంచే ప్రారంభించేందుకు పంచాయతీరాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ జోగా రెడ్డి ఏర్పాట్లు పూర్తిచేశారు. అదే రోజున పేపర్ నోటీసు ద్వారా టెండర్ నోటిఫికేషన్ విడుదల చేసి.. ప్రక్రియ పూర్తైన వెంటనే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టనున్నారు.

సామాజిక తెలంగాణే మా విధానం

- ఈ నెల 25 నుంచి ఫిబ్రవరి 13 వరకు 'జనంబాట'
- ప్రజల సలహాలు, సూచనలతో తదుపరి కార్యాచరణ
- దారులు వేరైనందునే కేసీఆర్ ఫొటో పెట్టలేదు
- ఆయనను అగౌరవపరిచే ఉద్దేశం లేదు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, అక్టోబర్ 15 (తెలుగుప్రభ) : సామాజిక తెలంగాణ నినాదం కాదు.. తమ విధానమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 13 వరకు జాగృతి ఆధ్వర్యంలో జనం బాట కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. ప్రజలిచ్చే సలహాలు, సూచనల ఆధారంగా తదుపరి కార్యాచరణ ఉంటుందన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఉన్న జాగృతి కార్యాలయంలో 'జనం బాట' పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ నెల 25వ తేదీన నిజామాబాద్ నుంచి జనం బాట యాత్ర మొదలవుతుందన్నారు. హారానికి నాలుగు రోజులు ప్రతి జిల్లాల్లో రెండు రోజులపాటు అన్ని వర్గాలతో చర్చలు జరుపుతామని, ప్రజలే తమ గురువులని ఆమె అన్నారు. పెద్ద పెద్ద నాయకులను ఓడించాలన్నా, సామాన్యులను అందలమెక్కించాలన్నా ప్రజలతోనే సాధ్యమన్నారు. తెలంగాణ వచ్చాక సాధించుకున్నదేమిటీ? ఇంకా ఏం చేయాల్సి ఉందన్నది ప్రజలనే అడుగుతానన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలకు మేలు జరగాలన్నదే తన బలమైన ఆకాంక్ష అని చెప్పారు. బీఆర్ఎస్‌లో ఉండి కూడా తాను ఇదే విషయాన్ని చెప్పానని గుర్తు చేశారు. సామాజిక తెలంగాణ అంటే బీసీ, ఎస్సీ, ఎస్టీలు మాత్రమే కాదని.. ఓసీల్లో పేదలు, మహిళలు, యువత కూడా భాగమన్నారు. అందరికీ హక్కులు వచ్చే వరకు తమ పోరాటం ఉంటుందన్నారు. జాగృతి ఉన్నంత వరకు అన్ని వర్గాలకు మేలు కోసం కట్టుబడి పనిచేస్తామని చెప్పారు. ఓ వైపు రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర అధ్యయనం చేస్తూనే ప్రజా సమస్యలపై పోరాడుతామన్నారు.

కేసీఆర్ ఫోటో లేకుండానే..

కేసీఆర్ ఫొటో లేకుండానే జనం బాటకు శ్రీకారం చుట్టానని మీడియాలో ఇష్టం వచ్చినట్టు వార్తలు ప్రసారం చేస్తున్నారంటూ కవిత మండిపడ్డారు. ఇది కేసీఆర్‌ను అగౌరవపరిచే చర్య ఎంత మాత్రం కాదని స్పష్టం చేశారు. కేసీఆర్ లేకుండా తెలంగాణ లేదని, ఆయన ఉద్యమ నాయకుడని చెప్పుకొచ్చారు. అలాంటి వ్యక్తికి కూతురిగా పుట్టటం జన్మజన్మల అదృష్టమన్నారు. 'బీఆర్ఎస్ నుంచి నన్ను సస్పెండ్ చేశారు. కేసీఆర్ ఆ పార్టీ అధ్యక్షుడిగా ఉన్నారు. అలాంటప్పుడు ఆయన ఫొటోతో జనం బాట పట్టడం నైతికంగా కరెక్ట్ కాదు. తెలంగాణ జాగృతి మొదలు పెట్టినప్పుడు కేవలం జయశంకర్ సార్ ఫొటో మాత్రమే పెట్టాం. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రమే జాగృతిలో కేసీఆర్ ఫొటోను జతచేశాం. జాగృతి, బీఆర్ఎస్ కేసీఆర్‌కు రెండు కండ్ల మాదిరిగా ఉండేవి. కేసీఆర్ నీడలో ఉన్నన్ని రోజులు ఆ చెట్టును దుర్మార్గుల బారి నుంచి కాపాడేందుకు అన్ని ప్రయత్నాలు చేశా. సామాజిక తెలంగాణ కోసం మాట్లాడినందుకే నన్ను కుట్ర చేసి పార్టీ నుంచి పంపిచారు. పార్టీ నుంచి వైదొలిగిన తర్వాత చెట్టు పేరు చెప్పుకొని బతికే ఉద్దేశం నాకు లేదు' అని కవిత తేల్చి చెప్పారు.

జాతీయ పార్టీలు విఫలం

రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలు పూర్తిగా విఫలమయ్యాయని కవిత ఆరోపించారు. కాంగ్రెస్‌కు అధికారం కట్టబెడితే.. ప్రతిపక్షాలను తిట్టడమే పనిగా పెట్టుకుందన్నారు. రాష్ట్రం మొత్తం అనిశ్చితి నెలకొందన్నారు. గ్రామాల్లో యూరియా నుంచి పట్టణాల్లో అనేకానేక సమస్యలు ఉన్నాయన్నారు. బీజేపీ అయినా ఆదుకుంటుందని అనుకుంటే.. వాళ్లు రాష్ట్రానికి మరింత అన్యాయం చేసున్నారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్.రూప్ సింగ్, ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, వివిధ విభాగాలు, జిల్లాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

OMKARA ASSETS RECONSTRUCTION PRIVATE LIMITED
కార్పొరేట్ కార్యాలయం: కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి. కెలికర్ మార్గ్, ఆర్.జి. గడ్కరి చౌక్, దాదర్ వెస్ట్, ముంబయి 400 028

జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ (సిఏహెచ్ II) సమక్షమునకు
కంపెనీ పిటిషన్ (ఐబి) నెం. 166/2024 లో ఐఎ (ఐబిసి) నెం. 1599/2025
దరఖాస్తు నోటీస్

ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 121తో చదువబడుతూ సెక్షన్ 123 క్రింద 8 అక్టోబర్ 2025న (ఓంకార పిఎస్ 23/2024-25 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్న స్థానంలో కల వారు) (దరఖాస్తుదారు) ఓంకార అస్సెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ దాఖలు చేసిన కంపెనీ పిటిషన్ (ఐబి) నెం. 166/2024లోని ఐఎ (ఐబిసి) నెం. 1599/2025 ("దరఖాస్తు") తో శ్రీమతి కమల గగరం (ఐఎస్ మెహా కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు)కు వ్యతిరేకంగా బ్యాంక్రప్టసీ విధానమును ప్రారంభించుటకు దరఖాస్తు దాఖలు చేసినారు మరియు సదరు దరఖాస్తుపై జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ (కోర్టు హాల్ నెం.II) సమక్షమున వాదనలు వినుటకు 26 నవంబర్, 2025 తేదీని నిర్ణయించినారు.
ఇందుకు ఆసక్తి గల ఎవరైనా వ్యక్తి సదరు దరఖాస్తుపై మద్దతు తెలుపుటకు లేదా వ్యతిరేకించుటకు దరఖాస్తుదారు యొక్క న్యాయవాదికి అతని ద్వారా సంతకం చేసి నోటీసులో ఉద్దేశమును తెలుపుతూ లేదా అతని న్యాయవాది యొక్క తేది మరియు చిరునామాతో దరఖాస్తుదారు న్యాయవాదికి దరఖాస్తుపై వాదనలు వినుటకు నిర్ణయించిన తేదీకి రెండు రోజులు ముందే దరఖాస్తు వ్యతిరేకతపై అసెట్ ద్వారా లేదా ఒక కాపీతో లేదా వ్యతిరేకతపై గల ఆధారములపై దరఖాస్తుదారు యొక్క న్యాయవాదికి చేరునట్లు పంపవలెను. దరఖాస్తు కాపీని కోరుకున్న ఎవరేని వ్యక్తి నిర్ణీత రుసుం చెల్లించి ఈ క్రింది సంతకందారు నుండి పొందవచ్చును.
అక్టోబర్ (16), 2025
సం/-
అడ్వకేట్ భవ్య మోహన్
అర్జోస్ భాగస్వామ్యులు (సొలిసిటర్లు మరియు అడ్వకేట్‌లు)
దరఖాస్తుదారు యొక్క న్యాయవా